# సీఎం సమావేశంలో పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్.

**నిర్మల్ అర్బన్ జనవరి 10 ( ప్రజాజ్యోతి )**



హైదరాబాదులోని సచివాలయంలో శుక్రవారం కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాల అమలుపై చర్చించారు. పథకాల అమలులో గ్రామ సభలు, పట్టణ ప్రాంతాల్లో వార్డు సభల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
శనివారం 11 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :08



- నాలుగేళ్లుగా కొనసాగుతున్న పనులు
- కాలపరిమితి పూర్తయినా పట్టించుకోని అధికారులు
- గుత్తేదారు అధికారుల మిలాకత్
- గుత్తేదారు కొమ్ము కాస్తున్న అది కారులు
- అటవీ శాఖ బ్రేక్ వేసింది అని కుంటిసాకులు
- జరిమానా భయంతో గుత్తేదారు అటవీ శాఖపై ఆబండాలు
- వంతెన నిర్మాణ వ్యయం పెం పు కొరకే ఈ జాప్యం కుట్ర
- కావాలనే వంతెన నిర్మాణం లో జాప్యం
- ఇబ్బందుల్లో అనేక మారు మూల గ్రామీణ ప్రాంత ప్రజలు
- వంతెన నిర్మాణం జాప్యం వల్ల దూరమైన బస్సు సేవలు
- గుత్తేదారు పై, కొమ్ము కాస్తున్న అధికారుల పై చర్యలు తీసుకో వాలి
- మండల ప్రజల డిమాండ్

# నత్తనడకన.. వంతెన నిర్మాణం



***ఆదిలాబాద్ బ్యూరో జనవరి 10,( ప్రజా జ్యోతి)***

ఆదిలాబాద్ జిల్లా మారుమూ ల సిరికొండ మండల కేంద్రం స మీపంలో కొండాపూర్ వాగుపై నిర్మిస్తున్న వంతెన అధికారుల నిర్లక్ష్యం, అసమర్థతకు దర్ప ణం పడుతుంది. వంతెన ని ర్మాణ పనులు నత్త నడకలో కొ నసాగుతున్నాయి. గత నాలు గేళ్లుగా ఈ పనులు కొనసాగు తూనే ఉన్నాయి. ఈ వంతెన నిర్మాణం పూర్తి పట్ల అధికారు లు గాని, ప్రజా ప్రతినిధులు గా ని ఎవరు కూడా పట్టించు కోక పోవడం వల్ల కాంట్రాక్టర్ ఆడిం దే ఆట పాడిందే పాటగా మా రింది. ఇష్టారాజ్యంగా ఈ వంతె న నిర్మాణం పనులు చేపడు తున్నారు. అందుకు గుత్తేదారు కు అధికారులు కొమ్ముకాస్తు న్నట్లు తెలుస్తోంది.గుత్తేదారు తో అధికారులు మీలాకత్ అ యి తీవ్ర జాప్యం చేస్తున్నారు. వంతెన నిర్మాణాన్ని త్వరిత గ తిన పూర్తి చేయాలని ఆప్రాం త ప్రజలు, ప్రజాప్రతినిధుల ను,

## పండుగ పూట పస్తులేనా

**రామకృష్ణాపూర్, జనవరి 10(ప్రజాజ్యోతి):** మరో నాలుగు రోజుల్లో సంక్రాంతి పండగ రాబోతోంది. ప్రతి ఇళ్లలో పిండి వంటలు చేసుకోవడం ఆనవాయితీ. ఇందుకోసం ప్రజలు రేషన్ బియ్యాన్ని వినియోగిస్తుంటారు. ఇంత కీలకసమయంలో రేషన్ బియ్యం పంపిణీ ఇంకా మొదలే కాలేదు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి రేషన్ డీలర్ల ద్వారా బియ్యం పంపిణీ జరుగుతుంది. ఈ నెల 9వ తేదీ దాటుతున్నా ఎప్పటినుంచి పంపిణ





## 26 నుంచి ప్రభుత్వ పథకాల అమలు

– కలెక్టర్ల సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 10, (ప్రజాజ్యోతి)**ఈ నెల 26న రిపబ్లిక్ డే సంద ర్భంగా ప్రభుత్వం కొత్తగా ప్రా రంభించిన పథకాలను అమ లు పరచనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సచివాలయం లో ఏర్పాటు చేసిన కలెక్టర్ల సమా వేశం లో ఆదిలాబాద్ జిల్లా క లెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం పేరు మేనిఫెస్టోలో పేర్కొన్న 6 గ్యారంటీలలో భా గంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,



# గురుకృప దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

**దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్, ధారావత్ ప్రవీణ్ నాయక్**

**దీక్ష గురువు శ్రీ సంత్ ప్రేమ్ సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో గురు కృప జాతర మహోత్సవాలు**



**నార్నూర్ జనవరి 10(ప్రజా జ్యోతి )** దీక్ష గురువు శ్రీ సంత్ ప్రేంసింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో తేదీ 11న కోతపల్లిలో నిర్వహిస్తున్న గురు కృప దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ అన్నారు. బి శనివారం గురు కృప దినోత్సవ వేడుక ప్రారంభం సందర్భంగాబి ధారావత్ ప్రవీణ్ నాయక్.. దీక్ష గురువు శ్రీ సంత్ ప్రేంసింగ్ మహారాజ్ గారి ఆశీర్వాదం తీసుకొని, జాతర మహోత్సవాల ఏర్పాటుపై చర్చించారు. అనంతరం గురు కృప దినోత్సవ వేడుక పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుంచి 11వ తేదీ వరకు నార్నూర్ మండలంలోని కొత్తపల్లిలో నిర్వహిస్తున్న కృప దినోత్సవ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల నిర్మాణానికి భూమి పూజ



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 10 జనవరి** బజార్ హత్నూర్ మండలంలోని మడగూడ గ్రామంలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలసి అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమం లో తాజా మాజీ జడ్పీటీసీ లు ఎంపీపీలు ఎంపీటీసీ లు సర్పంచులు, సంబంధిత శాఖ అధికారులు ఆయా పార్టీల కార్యకర్తలు నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు

# రోడ్డు సౌకర్యం కల్పించాలి

**- కౌట పానాది గుండా రోడ్డు కోసం రైతులు మండల్ తాసిల్దార్ కు వినతి పత్రం**



**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి 10 జనవరి** బజార్ హత్నూర్ మండల కేంద్రం నుంచి కౌట పానాది గుండా వ్యవసాయం చేసే రైతుల సౌకర్యం కోసం, అట్లే అక్కడ గల పురాతన దేవాలయం ఎకోనారాయణ, ముస్లిం ల దర్గా వరకు రోడ్డు సౌకర్యం కోసం స్థానిక రెవిన్యూ అధికారులకు రైతులు వినతిపత్రం ఇచ్చారు. ఈ పానాది రెవిన్యూ రికార్డ్ల ప్రకారం రెండు గొలుసుల పెట్టు ఉండేదని రైతులు తెలిపారు. ప్రస్తుతం అక్కడక్కడ కొంతమంది వ్యవసాయం చేయు వారు వారి చేను దగ్గర ఆక్రమణ చేశారని రెవిన్యూ నక్షా ప్రకారం కొలతలు చేసి రోడ్డు ఆటంకం కలుగకుండా సహాయం చేయాలని రైతులు కోరారు. ఈ వినతిపత్రం డిప్యూటీ తహసీల్దార్ హీరాలాల్, సూపరింటెండె%శీ%ట్ సాగర్ రెడ్డి లకు పలువురు రైతులు, సాయన్న, జగదీష్, డుబ్బుల శ్రీనివాస్, రమణ, గజేందర్, సుధాకర్, విట్టల్, సందీప్, ఉత్తంలు వినతిపత్రం ఇచ్చారు.

# గురుకులం లో ఘనంగా సంక్రాతి సంబరాలు



**బోథ్, జనవరి 10 (ప్రజా జ్యోతి)**బోథ్ గురుకుల పాఠశాలలో శుక్రవారం సంక్రాతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా రంగు రంగుల ముగ్గులు, వేసి గోబ్బేమ్మలు పెట్టి, పిల్లలకు భోగి పళ్ళు పోసి, పల్లె అందాలు గురించి తెలియచేసారు. హరిదాసుల వేషధారణలతో గానం చేస్తూ, కథలను చెప్తూ బిక్షాటన చేసిన విధానం అందరిని ఆకట్టుకున్నది.అంతే కాకుండా భోగి మంటల చుట్టూ ఆడపడుచులు ఆట పాటలతో, కోలాలతో చప్పట్లతో అందరిని అలరించారు. ముఖ్యంగా మన సంస్కృతి సాంప్రదాయాలా గురించి వివరించి సంక్రాతి పండగ యొక్క విశిష్టతను ప్రిన్సిపాల్ జి.సంగీత విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లత,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, సీనియర్ లెక్చరర్ రవికుమార్ సూపర్డెంట్ అర్చన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సౌత్ ఏషియా పీస్ ఇంటర్నేషనల్ సదస్సు కు.. వెండి సోమేశ్వర్




**బోథ్, జనవరి 10 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలం కౌఠ బి గ్రామానికి చెందిన యువకుడు వెండి సోమేశ్వర్ సౌత్ ఏషియా పీస్ ఇంటర్నేషనల్ సమావేశం లో పాల్గొంటున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సోమేశ్వర్ వివరాలను తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా లో జరుగుతున్న సౌత్ ఏషియా పీస్ ఇంటర్నేషనల్ ఆహ్వానం మేరకు ఈ సమావేశంలో పాల్పంచుకుంటున్నట్లు తెలిపారు. అలాగే ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి కరీంనగర్, వరంగల్ కోరుట్ల, రంగారెడ్డి హైదరాబాద్,నల్గొండ కీ చెందిన యువతి యువకులు పాల్గొన్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఈ సదస్సుకు రాష్ట్రం తరపున 19 మంది పాల్గోనగా అందులో తను ఒకరు అని ఈ సందర్భంగా తెలిపారు.

## నత్తనడకలో కొండాపూర్ ...

# వంతెన నిర్మాణం







**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 10,( ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా మారుమూ ల సిరికొండ మండల కేంద్రం స మీపంలో కొండాపూర్ వాగుపై నిర్మిస్తున్న వంతెన అధికారుల నిర్లక్ష్యం, అసమర్థతకు దర్ప ణం పడుతుంది. వంతెన ని ర్మాణ పనులు నత్త నడకలో కొ నసాగుతున్నాయి. గత నాలు గేళ్లుగా ఈ పనులు కొనసాగు తూనే ఉన్నాయి. ఈ వంతెన నిర్మాణం పూర్తి పట్ల అధికారు లు గాని, ప్రజా ప్రతినిధులు గా ని ఎవరు కూడా పట్టించు కోక పోవడం వల్ల కాంట్రాక్టర్ ఆడిం దే ఆట పాడిందే పాటగా మా రింది. ఇష్టారాజ్యంగా ఈ వంతె న నిర్మాణం పనులు చేపడు తున్నారు. అందుకు గుత్తేదారు కు అధికారులు కొమ్ముకాస్తు న్నట్లు తెలుస్తోంది.గుత్తేదారు తో అధికారులు మీలాకత్ అ యి తీవ్ర జాప్యం చేస్తున్నారు. వంతెన నిర్మాణాన్ని త్వరిత గ తిన పూర్తి చేయాలని ఆప్రాం త ప్రజలు, ప్రజాప్రతినిధుల ను, అధికారులను ప్రాధేయ ప డి వేడుకున్నప్పటికీ ఎవరు కూడా పట్టించు కోలేకపోతు న్నారు. ఈ వంతెన నిర్మాణం పనుల జాప్యం వల్ల ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ వంతె న పూర్తి అయితే ఇచ్చోడ నుం డి సిరికొండ మీదుగా ఇంద్ర వె ల్లి, ఉట్నూర్ ప్రాంతాలకు ప్ర యాణ సౌకర్యం మరింత మెరు గు పడుతుంది. డబుల్ రోడ్డు సౌకర్యం కలిగే అవకాశం ఉం ది. సిరికొండ మండల కేంద్రం మరింత అభివృద్ధి చెందే అవ కాశాలు ఉన్నాయి. సిరికొండ, ఇచ్చోడ, ఇంద్రవెల్లి మండలా లను కలుపుతూ నిర్మిస్తున్న ఈ రహదారి పై వంతెన పనులు న త్తనడకలో సాగడం వల్ల వేలా దిమంది ప్రజలు నిత్యం రాక పోకలకు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. వందలాది గ్రా మాల ప్రజలు బస్సు సౌకర్యా ని కి నోచుకోలేకపోతున్నారు. తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నా రు. ఈ వంతెన నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఆర్టీసీ అధికా రులు బస్సును సైతం ఈ ప్రాం తానికి నడప లేక పోతున్నా రు. బస్సుసౌకర్యంతో పాటు ఇ తర ప్రైవేట్ వాహనాల సౌక ర్యాలను కూడా ఈప్రాంత వా సులు కోల్పోతున్నారు. ప్రధాన రహదారి పై నిర్మిస్తున్న ఈ వం తెనను పూర్తి కి కాంట్రాక్టర్ తీవ్ర జాప్యం చేస్తున్నారు.గుత్తేదారు పై ఒత్తిడి తేలేకపోతున్నారు. ఈ వంతెన నిర్మాణం చేపడు తున్న కాంట్రాక్టర్ ఇతర పను లు కూడా చేయడం వల్ల ఈ వంతెన నిర్మాణంలో తీవ్ర జా ప్యాన్ని ప్రదర్శిస్తున్నారు. బిల్లు లు విడుదల కావడం లేదని ఇన్నేళ్లు సాకు చూపుతూ నిర్మా ణంలో తీవ్ర జాప్యం చేసిన గు త్తేదారు మరో కొత్త పదం పాడు తున్నారు. అటవీశాఖ అధికా రులు అనుమతులు లేవని ప నులు నిలిపి వేయమన్నారని కుంటి సాకులు చెబుతూ పను లకు మరింత బ్రేక్ వేశారు. అ టవీశాఖపై ఆబండాలు మోపి నిర్మాణంలో తీవ్ర జాప్యం చేస్తు న్నారు. గుత్తేదారుకు అధికారు లు కూడా కొమ్ము కాయడం సర్వత్రా చర్చనీయాంశమవు తుంది. ఈ ప్రాంతానికి వచ్చేప్ర జాప్రతి నిధులు మాత్రం త్వరి తగతిన పూర్తి చేపిస్తామని హా మీల వర్షం గుప్పిస్తున్నారు. గా ని సదరు కాంట్రాక్టర్ పై ఏమా త్రం ఒత్తిడి తే లేక పోతున్నా రు. సిరికొండ, ఇంద్రవెల్లి మండ లాలసరిహద్దు ప్రాంతాల్లో రాం పూర్ వాగు పై నిర్మిస్తున్న ఈ వంతెనను దాదాపు 249. 0 మీటర్ల పొడవు నిర్మిస్తున్నారు. దాదాపు రూ 1046.49/ 84 6.49 లక్షలతో (10 కోట్లు)ఈ వంతెన నిర్మాణం చేపడు తు న్నారు. ఈ వంతెన నిర్మాణం నత్తనడకన కొనసాగు తోంది. ఈ నిర్మాణం అనంతరం ఈ క ల్వర్టును మెయింటెనెన్స్ చేయ డానికి ఐదు సంవత్సరాలు కా లం పరిమితిని కూడా విధిం చారు. దీనికి కూడా రూ 30.4 9 లక్షలు మెంటనెన్స్ కోసం కే టాయించారు. ఈ వంతెన ని ర్మాణం పనులను 2021 ఆగ స్టు 6 వ తేదీన ప్రారంభించా రు. దాదాపు మూడు సంవత్స రాలు పూర్తి అయింది. అయిన ప్పటికీ ఈ వంతెన నిర్మాణ ప నులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ వంతెన నిర్మా ణం పనులు ఫిబ్రవరి 2023 వ రకు పూర్తి కావాల్సి ఉంది. అ యినప్పటికీ దీని పూర్తికి ఇంత వరకు కూడా చర్యలు తీసుకో లే కపోతున్నారు. మెయింటెనె న్స్ కాలపరిమితి దీని కి ఐదు సంవత్సరాలుగా నిర్ణ యించా రు. వంతెన నిర్మాణం పూర్తి కా కముందే మెయింటెనెన్స్ సంవ త్సరాలు కూడా గడు స్తున్నా యి. ఈ వంతెన నిర్మాణం పూ ర్తయిన తర్వాత మరో ఐదేళ్ల పాటు దీనిని మెంటనేన్స్ చే యాల్సి ఉంటుంది. అయిన ప్పటికీ ఎప్పుడు పూర్తి అవు తుందోనని ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు. భారీ వ ర్షం కురిసిందంటే ఈ ప్రాంతం నుండి రాకపోకలు పూర్తిగా స్తం భించిపోతున్నాయి. ఆదివాసు లకు తెలంగాణ ప్రాంతంలో అ తిపెద్ద పండుగ అయినా నాగో బా కేస్లాపూర్ జాతర ఈ వంతె నకు రెండు మూడు కిలోమీట ర్లు దూరంలో మాత్రమే ఉంది. వేలాదిమంది ప్రజలు ఈ ప్రాం తం నుండే ఈ జాతరకు తరలి వెళ్తారు. బోథ్,నిర్మల్, ముధోల్, ఆదిలాబాద్ తదితర అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు ఇచ్చోడ నుంచి సిరికొండ మీదుగా కేస్లా పూర్ కు వెళు తుంటారు. ఈ వంతెన పూర్తి కాక పోవడం వ ల్ల వారు దాదాపు 60 కిలోమీ టర్ల దూరం నుంచి వెళ్లాల్సివ స్తోంది. కేవలం మూడు, నాలు గు కిలోమీటర్ల దూరం పరిధిలో ని కేస్లాపూర్ నాగోబా జాతర కు దాదాపు 25 నుంచి 50 కి లోమీటర్ల వరకు ప్రయాణించి కెస్లాపూర్ చేరుకోవాల్సి వస్తుం ది. అయినప్పటికీ రవాణా సౌ కర్యం ఏమాత్రం లేదు. ఈ వం తెన పూర్తి కాక పోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ర వాణా సౌకర్యాన్ని కల్పించలే కపోతున్నారు. అత్యధిక జనా భా ఉన్న ఈ ప్రాంతంలో బస్సు సౌకర్యాన్ని ఇంతవరకు కూడా కల్పించలేక పోతున్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే బస్సు సౌకర్యం కల్పించేందుకు కూడా ఆర్టీసీ అధికారులు సి ద్ధంగా ఉన్నారు. ఈ వంతెన నిర్మాణ పనులను ప్రారంభిం చిన సమయంలో ప్రజాప్రతిని ధులు పూర్తి చేయించి రాకపోక లను సుగమం చేస్తామని ఎం పీ, ఎమ్మెల్యే లు అనేకమంది హామీలు కురిపించారు. అయి నప్పటికీ ఇంతవరకు కూడా వంతెన నిర్మాణం పూర్తి కాలేక పోతోంది. దీనిని సాకుగా తీసు కొని కాంట్రాక్టర్ మరికొంత కా లం జప్యంచేయడానికి మరో కథ మొదలుపెట్టాడు. అటవీ అధికారులు పనులు నిలిపి వే యాలని ఆదేశించారని బు కా యిస్తూ కొంత కాలం పాటు పనులను నిలిపివేషాడు. ఇదిలా ఉండగా మరో కథనం వెలుగులోకి వస్తుంది. వంతెన నిర్మాణవ్యయం పెంచే కుట్రలో భాగంగానే గుత్తేదారు జాప్యం చేస్తున్నారని ఆరోపణలు విని పిస్తున్నాయి. ఇకనైనా అధికా రులు స్పందించి ఈ వంతెన ని ర్మాణం త్వరితగతిన పూర్తి చే సి ఈ ప్రాంత ప్రజలను ఆదుకో వాలని కోరుతున్నారు.

### గుత్తేదారు పై చర్యలు తీసుకోవాలి

ఇంద్రవెల్లి,సిరికొండ మండలాల సరిహద్దుల్లో కొండాపూర్ రాం పూర్ వాగు పై నిర్మిస్తున్న వం తెన నిర్మాణంలో తీవ్ర జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి. గుత్తేదా రు పనులను నత్త నడకలో సా గిస్తూ నాలుగు డబ్బులు సం పాదించాలనే లక్ష్యంతో కుంటి సాకులు చూపుతూ తీవ్ర జా ప్యం చేస్తున్నారు. వంతెన వ్య యం పెంచేందుకు ఈ జాప్యం చేస్తున్నారు అని ఆరోపణలు ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం ఈ వంతెన నిర్మా ణానికి నిధులు వెను వెంటనే విడుదల చేస్తు న్నప్పటికీ గుత్తేదారు మాత్రం కావాలని జాప్యం చేస్తున్నారు. జిల్లాలో ఇంకా అనేక పనులు గుత్తా తీసుకున్న ఈ సదరు కాంట్రాక్టర్ రాంపూర్‌బి కొండా పూర్ వంతెన నిర్మాణం పట్ల నిర్లక్ష్యపు ధోరణిని అవలంబి స్తున్నారు. ఈ వంతెన పనులు నత్త నడకలో గుత్తేదారు నిర్ల క్ష్యంతో నిర్మిస్తున్నారని గతంలో పలుమార్లు ఆదిలాబాద్ పార్ల మెంటు సభ్యుని దృష్టికి కూడా తీసుకుపోయినట్లు తెలిపారు. నిర్మాణం పనుల పూర్తి గడువు పూర్తయి నప్పటికీ పనులు ఈ వంతెన పనులు ఇంతవరకు పూర్తి చేయలేదు. కాబట్టి గుత్తే దారుపై తగిన చర్యలు తీసు కొని, జాప్యం చేస్తున్న కాంట్రాక్ట ర్ కు తగిన జరిమాన విధించి ఆ పనులను ఇతర కాంట్రాక్టర్ కు అప్పగించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.

**- బిజెపి మండల అధ్యక్షుడు బోయిన్ వాడ్ అమూల్**

# వశిష్ట ఇంపల్స్ లో సంక్రాంతి సంబరాలు



**నిర్మల్ టౌన్ డిసెంబర్,10(ప్రజాజ్యోతి)**నిర్మల్ పట్టణంలోని వశిష్ట ఇంపల్స్ ఈ టెక్నో స్కూల్ ఆదర్శ్ నగర్ యందు ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు భోగి పండ్లు పోయడం ,గాలిపటాలు ఎగురవేయడం, రంగోలి పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని భవిషత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు .అలాగే రంగోలి పోటీల్లో గెలుపొందిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దేవిదాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## దేవరకోట ఆలయంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు పూజలు



**నిర్మల్ టౌన్ డిసెంబర్,10(ప్రజాజ్యోతి)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతనమైన దేవరకోట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజరులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఇందులో దేవరకోట ఆలయ చైర్మన్ కొండ శ్రీనివాస్, గండి రామన్న సాయిబాబా ఆలయ చైర్మన్ గంగోని భూరాజ్ ,నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు నండదేడపు చిన్ను,గాజుల రవి కుమార్ ,శమకూర రాము ,ఆలయ ధర్మకర్తలు శెట్పల్లి సంతోష్ ,గుల్లే రాజన్న ,చిరంజీవి ,నరేందర్ ,అంబాజీ ,పుప్పాల రాజేశ్వర్,తూఫ్రాన్ సురేష్ ,గడ్డింటి ప్రశాంత్ ,మనోజ్ తదితరులున్నారు.

# మరొకసారి జిల్లా పేరును రాష్ట స్థాయిలో నిలపాలి



**నిర్మల్ టౌన్ డిసెంబర్,10(ప్రజాజ్యోతి)**నిర్మల్ మండలంలోని మంజులపూర్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి పి రామారావు సందర్శించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని, ఉదయం సాయంత్రం వేళ నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరుకావాలని, ఉపాధ్యాయులు చెప్పే అంశాలను జాగ్రత్తగా విని తమ సందేహాలు నివృత్తి చేసుకోవాలని, వారు నిర్వహించే ప్రత్యేక పరీక్షలు రాస్తూ, వెనుకబడిన విషయాల పట్ల పునరుచ్చరణ చేసుకోవాలని సూచించారు. గత రెండు సం.లు జిల్లా పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం వచ్చిందని, ఇక మీరు కష్టపడితే ఈసారి కూడా మనం మొదటి స్థానం సాధించి, హ్యాట్రిక్ నమోదు చేయగలం అని సూచించారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ప్రతీరోజు ప్రదోనోపాధ్యాయులు కూడా పర్యవేక్షించాలని, విద్యార్థులకు స్నాక్స్ అందించే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పదవ తరగతికి బోధించే విషయ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పరచి, విద్యార్థుల ఎఫ్ఎ నోటు పుస్తకాలు, నోట్ బుక్స్, ప్రాజెక్ట్ బుక్స్ పరిశీలించారు. అలాగే విద్యార్థుల ప్రగతిని తెలిపే మార్క్స్ జాబితా ను పరిశీలించారు. ఉపాధ్యాయులతో చర్చించి, విద్యార్థులు వెనుక బడిన అంశాలను పునరుచ్చరణ చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని, అత్యవసరమైతే తప్ప సెలవులు వినియోగించుకోరాదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జైనథ్ బీజేపీ మండల అధ్యక్షు నిగా లోక కరుణాకర్ రెడ్డి





**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 10, (ప్రజాజ్యోతి)**

భారతీయ జనతా పార్టీ సంస్థా గత ఎన్నికలకు శ్రీకారం చుట్టిం ది. ఇందులో భాగంగా మండల శాఖ కార్యవర్గాలను పూర్తి చే స్తుంది. జైనథ్ మండల పార్టీ అధ్యక్షునిగా లోక కరుణాకర్ రెడ్డిని నియమించారు. జైనథ్ మండలం దీపాయిగూడ గ్రామానికి చెందిన లోక కరుణా కర్ రెడ్డిని పార్టీ అధిష్టానం జైన థ్ బీజేపీ మండల అధ్యక్షునిగా నియమించిది. లోక కరుణాక ర్ రెడ్డి టీడీపీ లో ఉండి వార్డు సభ్యునిగా 2006నుంచి2011 వరకు పనిచేసారు. తరవాత తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ లో చేరి 2013 నుండి మాజీ మంత్రి జోగు రామన్న హయం లో ఉపసర్పంచ్ గా పనిచేశా రు. 2013 నుండి 2019 వరకు దీపాయిగూడ గ్రామపంచాయ తీ ఉప సర్పంచ్ గా పనిచేశా రు. తర్వాత మాజీ మంత్రి జో గు రామన్న స్వంత గ్రామం దీ పాయిగూడ లో జోగు రామ న్న తో విబేదాలు రావడం తో తెరాస పార్టీ కి రాజీనామా చే శారు. అనంతరం 2019 లో బీజేపీ పార్టీ లో చేరారు. మాజీ మంత్రి జోగు రామన్న స్వంత గ్రామం దీపాయిగూడ లో సర్పంచ్ తెరాస పార్టీ కి చెందిన వారు ఉన్నప్పటికీ బీజేపీ నుండి ఎంపీటీసీ గా గెలుపొం దారు. ప్రజల ఆదరభిమానాలు పొందారు. 2020 లో బీజేపీలో జైనథ్ మండల ప్రధానకా ర్యదర్శిగా పనిచేసారు. తన సేవలను గుర్తించి



బీజేపీ అధిష్టా నం జైనథ్ మండల అధ్యక్షుని గా నియమించిది. లోక కరు ణాకర్ రెడ్డిని పార్టీ మండల అధ్యక్షునిగా నియమించినం దుకు ఏమ్మెల్యే పాయల్ శంకర్ బిజెపి అధిష్టానానికి కృతజ్ఞ తలు తెలియ జేశారు. ఈ మేర కు జిల్లా అధ్యక్షుడు బ్రహ్మ నం ద్ కర్ణాకర్ రెడ్డికి మండల అ ధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కరు ణాకర్ రెడ్డిని ఘనంగా శాలు వాలతో సన్మానించి సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో బిజె పి జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్, ఆదినాథ్, లాలా మున్నా, పోతురాజ్ రమేష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

# రెగ్యులర్ లేబర్ ఆఫీసర్ ను నియమించాలి

## - సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మేన సురేష్




**నిర్మల్ టౌన్ డిసెంబర్,10(ప్రజాజ్యోతి)**నిర్మల్ జిల్లాకు రెగ్యులర్ లేబర్ ఆఫీసర్ ను నియమించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన సురేష్ అన్నారు.శుక్రవారం నిర్మల్ పట్టణంలో ఏర్పాటు చేసిన భవన కార్మికుల సమావేశంలో అయన మాట్లాడారు.తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ ద్వారానే కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని, ప్రభుత్వమే సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు ద్వారా అందించాలని కోరారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి అమలు చేస్తున్న ప్రమాద బీమా 6 లక్షల 30 వేల నుండి 5 లక్షలకు తగ్గించి ,సహజ మరణం బీమా లక్ష 30 వేలు,శాశ్వతంగా అంగవైకల్యం ఐదు లక్షలు, పాక్షికంగా పాక్షిక అంగవైకల్యం 4 లక్షలు ఈ సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలని ఆగస్టు 21న ఇన్సూరెన్స్ కంపెనీలను టెండర్ ద్వారా ఆహ్వానించారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ లేకుండానే బోర్డ్ ఆమోదంతోనే టెండర్లను పిలుస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో 25 లక్షల మందికి పైగా భవన నిర్మాణ కార్మికులు ఉంటే 16 లక్షల మంది బోర్డులో రెన్యువల్ చేసుకున్న వర్కర్స్ గా మాత్రమే ఉన్నారు. భవన నిర్మాణ రంగానికి ఎలాంటి సంబంధం లేని గిగ్గు వర్కర్స్ ను బోర్డులో పెట్టి మేజ్ చేస్తున్నట్టు టెండర్ నోటీసులో ప్రకటించారు అన్నది స్పష్టంగా చెప్పలేదు. ఈ నిర్ణయం వెల్ఫేర్ బోర్డు నిధులను బిల్డింగ్ కార్మికులకు అందకుండా చేసి భవన నిర్మాణ కార్మికుల కడుపు కొట్టి పెద్ద పెద్ద కంపెనీలకు దోచిపెట్టడమే కోసమే ప్రభుత్వం టెండలను ఆహ్వానిస్తుంది.1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం నిబంధనల ప్రకారం వెల్ఫేర్ బోర్డ్ అడ్వైజర్ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించి వారి ఆమోదంతోనే బోర్డు నిధులను ఖర్చు చేయాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా అడ్వైజర్ కమిటీని నియమించకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం తన ఇష్టానుసారంగా 1005 కోట్ల సివిల్ సప్లై శాఖకు, 500 కోట్లు బీసీ సబ్ ప్లాన్ కు, సి ఎస్ సి వైద్య పరీక్షల పేరుతో 300 కోట్లు, ఐటిఐ పేరుతో 325 కోట్లు, ఆయుష్మాన్ భారత్ కు 92 కోట్లు మొత్తం 2222 కోట్లకు పైగా నిబంధనలకు విరుద్ధంగా దుబారా చేసిందని,నేడు తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం తగునా అని,ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే బోర్డు ద్వారా కార్మికులకు నేరుగా అందించాలని బోర్డు నిధులు దుర్వినియోగం కాకుండా అడ్వైజర్ కమిటీని నియమించి సంక్షేమ బోర్డులను కార్మికుల సంక్షేమంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.వడ్డెర కులస్తులకు లేబర్ కార్డు అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఊట్ల కోటయ్య తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(బిసిడబ్ల్యూయు) జిల్లా అధ్యక్షుడు,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు భూమన్న పాల్గొన్నారు

# ముందస్తు సంక్రాంతి సంబరాలు



**బోథ్, జనవరి 10 (ప్రజా జ్యోతి)**బోథ్ మండలంలోని సోనాల గ్రామంలో గలవివేకానంద పాఠశాల లో శుక్రవారం ముందుగానే సంక్రాంతి సంబరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ తెలుపుతూ పిల్లల పోషకులైన మహిళలకురంగవల్లి పోటీలను నిర్వహించి బహుమతులను అందించినట్లు తెలిపారు. అలాగే సంక్రాంతిని ప్రతిబింబించే రంగవల్లులు గొబ్బెమ్మలు కోలాటం భోగి వివిధ కళారూపకాలు హరిదాసుల పిట్టలదొర వేషాలు విద్యార్థులకు వేయించి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మన ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలు రాబోయే తరాలకు ఇటువంటి కార్యక్రమాల వల్ల ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. వీటిని ఆచరిస్తూ కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని చెప్పారు. అంతేకాకుండా పురాతన విషయాలు ఆ సాంప్రదాయ కలలు ఆచారాలను తూచా తప్పకుండా వాటిని అనుసరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్ కృష్ణ చైతన్య,ఓరుగంటి ఇస్తారి,కోస్మెట్ శుద్ధోధన్,మునిగెల శ్రీధర్,ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు,పాల్గొన్నారు.

## బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు






**బెల్లంపల్లి, జనవరి 10(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి మహోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ భోగి మంటలను వెలిగించి ఉత్సవాలను ప్రారంబించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భోగి మరియు సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను వివరించారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణతో వచ్చి, గాలి పటాలను ఎగురవేసి ఆనందంలో నిమగ్నమైపోయారు. విద్యార్థిని విద్యార్థులకు రంగోలి (ముగ్గుల) పోటీలను నిర్వహించి, విద్యార్థులకు భహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ యం. రాజా రమేష్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విధ్యార్థులు ఆనందోత్సావాలలో పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు



**బెల్లంపల్లి, జనవరి10(ప్రజాజ్యోతి)** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తాండూర్ మండల కేంద్రం లోని వాసవి కన్యక పరమేశ్వరి ఆలయం భక్తులతో కిటకిటలాడింది ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శు క్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయం దగ్గర పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు నిర్వాహకులు నేడు విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బోనగిరి చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ బోనగిరి వెంకటరమణ మేడి సత్యనారాయణ గందె రాజన్న రేగొండ సంతోష్ మని కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సెయింట్ థెరిసా హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**బెల్లంపల్లి, జనవరి 10(ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లాబీ తాండూరు మండలం రేపల్లెవాడలో గల సెయింట్ థెరిస్సా హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం జరిగింది అని ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోని తెలియజేశాడు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో వచ్చే మొదటి పండుగ అని, సంక్రాంతి అనగానే చెడును దూరం పంపించి మంచి నీ పెంపొందించుకోవాలని ఉద్దేశంతో జరుపుకొనే పండుగ అని విద్యార్థులకు తెలియజేశారు, విద్యార్థులందరూ కూడా గ్రామీణ నాగరికత వేషధారణలో గ్రామాలలో గ్రామీణ మహిళలు, రైతులు గంగిరెద్దులు, హరిదాసు, వివిధ వేషధారణలతో వచ్చి అలరించడం జరిగింది అని... వాటి యొక్క ప్రత్యేకతను విద్యార్థులకి తెలియజేశాడు, విద్యార్థులందరూ కూడా మన నాగరికతను మన సంప్రదాయాలను మన సంస్కారాలను అలవాటు చేసుకోవాలని అన్నారు, ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థి విద్యార్థులందరికీ కూడా భోగి పండ్ల పూజ జరిపించడం జరిగిందని మరియు అమ్మాయిలకి ముగ్గుల పోటీలు నిర్వహించారు, అబ్బాయిలకు గాలి పటాలు ఎగురవేశ కార్యక్రమం నిర్వహించి ఇందులో గెలుపొందిన విద్యార్థినిలకు విద్యార్థులకి బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగిందని, పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో భోగి మంటల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని ప్రిన్సిపాల్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జోష్ సార్, స్టాఫ్ సెక్రటరీ సిస్టర్స్ సార, కేజీ ఇంచార్జి సిస్టర్ రెన్ని, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### బిజెపి మండల అధ్యక్షులుగా దూడపాక భరత్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రామగౌని మహీధర్ గౌడ్



**బెల్లంపల్లి, జనవరి 10(ప్రజాజ్యోతి)**భారతీయ జనతా పార్టీ తాండూర్ మండల అధ్యక్షులుగా మండలానికి చెందిన దూడపాక భరత్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రామగౌని మహీధర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అధికారి బద్దం లింగారెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు.భారతీయ జనతా పార్టీ ని బూత్ స్థాయిలో బలపేతం చేస్తూ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరంగా కృషి చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ బాధ్యతలు రావడానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి,జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్ లకి కృతజ్ఞతలు తెలిపారు.

## భూ బకాసురుడు

# ఎమ్మెల్యే పాయల్ శంకర్



**కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాస రెడ్డి**

**దాదాపు 400 కోట్ల విలువైన భూమిని మింగేసిన పాయల్ శంకర్**

**కబ్జాల్లో నెంబర్ వన్ ఎమ్మెల్యే**

**సర్వే నంబర్లతో సహా వెల్లడిం చిన కంది శ్రీనివాస రెడ్డి**

**మీడియా ముందు ఆధారాలు**

**త్వరలో పాయల్ భూ దందా జాబితా ముఖ్యమంత్రి ముం దుకు**

**తాను ఉన్నంత వరకు పాయల్ ఆటలు సాగనివ్వనని స్పష్టం**

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 10, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ లో భూ బకాసురు డు ఎవరంటే ఠక్కున ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేరే చెబుతార ని ఆదిలాబాద్ నియోజక వ ర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కం ది శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన తనక్యాంపు కార్యాలయం లో మీడియా తో మాట్లాడుతూ పాయల్ శంకర్ చేసిన భూకబ్జాలు ఇవిగో అం టూ ఆయన భూ బాగోతాన్ని బయట పెట్టారు. ఇవిగో ఆధా రాలు అంటూ వాటికి కొన్ని ఆ ధారాలు మీడియా ముందు చూపించారు. గడిచిన పద మూడు నెలల్లో ఎమ్మెల్యే చేసి న భూ దందా విలువ సుమా రు నాలుగు వందల కోట్ల వర కు ఉంటుందని తెలిపారు. తె లంగాణాలో ఇంత పెద్ద ఎత్తున భూదందా చేసిన వారిలో మన ఎమ్మెల్యే మొదటి స్థానంలో (ఫ స్ట్) ఉన్నారని అన్నారు. ఎమ్మె ల్యే భూదాహానికి ఆ వర్గం, ఈ వర్గం అని కాకుండా అన్ని వర్గా ల ప్రజలు బలయ్యారన్నారు. ఓటేసి గెలిపించిన ప్రజల భూ ములనే బలవంతంగా బెదిరిం చి లాక్కున్నారన్నారు.ప్రభుత్వ భూమినే అల్లుడి పేర కబ్జా చేసి పార్టీ ఆఫీస్ కోసం అదే పార్టీ కమ్మిన చరిత్ర పాయల్ శంకర్ దని ఎద్దేవా చేశారు. శ్రీశ్రీ చెప్పి నట్టు అగ్గిపుల్ల సబ్బుబిల్ల కాదే ది కవిత కనర్హం అన్నట్టు అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూము లు, ఇతరుల పట్టా భూములు కావేవి పాయల్ శంకర్ కబ్జాకు అనర్హం అని విమర్శించారు. ఆయన కబ్జా చేసిన అసైన్డ్ భూ ములు , ఇతరులను బెదిరించి లాక్కున్న భూములు , ప్రభు త్వ భూముల వివరాలను స ర్వే నంబర్లతో సహా మీడియా ముందు ఆయన బయట పె ట్టారు.ఇది మాత్రమే కాదని ఎన్నికల సమయంలోను త ప్పుడు అఫిడవిట్ సమర్పించా రని దుయ్యబట్టారు.తన పేర స్థిరాస్తులకు సంబంధించి ఫార మ్ 26లో పేర్కొన్న విధంగా భూముల వివరాలు అసలు రె వెన్యూ రికార్డుల్లో లేనే లేవ న్నారు. మరికొన్ని ఆయన పే రుతో కాకుండా ఇతరుల పేరు పై ఉన్నాయన్నారు. అంటే అ వన్నీ బినామీల పేర్లతో ఉన్నా యా లేదా భవిష్యత్తులో కబ్జా చేసేద్దామనుకొని ముందే తన వి కాని స్థలాలను తనకు చెంది నట్టుగా అఫిడవిట్ లో చూపిం చారా అని ప్రశ్నించారు. కొంత మంది భాగస్వాములు అనుచ రులతో కలిసి ఆదిలాబాద్ లో భూ మాఫియా నడిపిస్తున్నాడ ని ఆరోపించారు. ల్యాండ్ సెటి ల్ మెంట్లు చేయడం ఆయనకు వెన్నెతో పెట్టిన విద్య అని అ న్నారు. పాయల శంకర్ కబ్జాల చరిత్ర ఆ పార్టీ అధిష్టానికి కూ డా తెలిసిందని మరోమారు ఆ యన ఎమ్మెల్యే కాలేదన్నారు. అందుకే ఈ మిగిలిన నాలుగే ళ్లు ఎంత దొరికితే అంత దోచు కుని దాచుకుందామని చూస్తు న్నారన్నారు. పాయల్ శంకర్ భూ బాగోతాన్ని అందుకు సం బంధించిన రుజువులను త్వర లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు సమర్పిస్తామని, అంతే కాకుండా బీజేపీ అధిష్టా నికి కూడా పంపిస్తామన్నారు. ఆయన దోచుకున్న భూముల ను వెనక్కి తీసుకుంటే 35 వేల మంది పేదలకి ఇంటి సమస్య తీర్చవచ్చన్నారు. ఇన్నాళ్లు త న ఆటలు సాగాయని ఇక ముందు సాగబోవన్నారు. ఇప్పటికే ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, పాయల్ శంకర్ భూ బాధితులు వరుస పెట్టి వస్తున్నారని, ఈ ఆధారాలన్ని వాళ్లు ఇచ్చినవే నన్నారు. అం దుకే పాయల్ శంకర్ భూకబ్జా బాధితుల కోసం 74368799 99 ఒక హెల్ప్ లైన్ నంబర్ ఏ ర్పాటు చేసినట్టు తెలిపారు. బాధితులెవరైనా ధైర్యంగా సం ప్రదించాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మన్నారు. తాను ఉన్నంత వర కు శంకర్ మాఫియాను అడ్డు కుంటానని, అన్యాయాన్ని ప్రశ్ని స్తూనే ఉంటానన్నారు. ఈ మీ డియా సమావేశంలో ఈ మావ ల ఎంపీపీ దర్శనాల ఏవన్, మాజీ మున్సిపల్ చైర్మన్ దిగం బర్ రావు పటేల్, కాంగ్రెస్ సీని యర్ నాయకులు గిమ్మ సంతో ష్ రావు, లోక ప్రవీణ్ రెడ్డి, మా జీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీ ర్ రంజాని, కౌన్సిలర్లు బండారి సతీష్,ఆవుల వెంకన్న, యెల్మె ల్వార్ రామ్ కుమార్, భూమ న్న, దర్శనాల లక్ష్మణ్, ఇమ్రాన్, జాఫర్ అహ్మద్, యూత్ కాంగ్రె స్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌ డ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపే ష్ రెడ్డి, నాయకులు ఎం.ఏ షకీల్, మొహమ్మద్ రఫీక్, పోరె డ్డి కిషన్, కిజర్ పాషా,కందుల సుకేందర్, కొండూరి రవి, ము నిగేల విట్టల్, డేరా కృష్ణ రెడ్డి, దొగ్గలి రాజేశ్వర్, అల్చెట్టి నాగ న్న, షేక్ ఖలీం,సయ్యద్ షౌకత్ అలీ,మంచాల మల్లయ్య, తు డుం రాములు, ఎల్మ రామ్ రె డ్డి, సోమా ప్రశాంత్, కర్మ, అఖి మ్, ఒరగంటి అఖిల్, నరిగి ఆశన్న యాదవ్, మహేందర్, నవీన్, దయాకర్, రావుల సో మన్న, రాజీవ్,నిఖిలేష్,రమేష్, నాగన్న తదితరులు పాల్గొన్నా రు. .

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**రామకృష్ణాపూర్, జనవరి 10(ప్రజాజ్యోతి)**
ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనాలకు వేకువ జామునుంచే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.ఆలయ కమిటీ సభ్యులు ఉత్తర ద్వారాన్ని పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ అర్చకులు కర్ణాకర్ చారి, రాకేష్ చారి, కార్తీక చార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు



మాట్లాడుతూ సూర్యుడు ధనుస్సు రాశిలో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే మార్గళి మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుందని అన్నారు.

# పండుగ పూట పస్తులేనా




**రామకృష్ణాపూర్, జనవరి 10(ప్రజాజ్యోతి):**
మరో నాలుగు రోజుల్లో సంక్రాంతి పండగ రాబోతోంది. ప్రతి ఇళ్లలో పిండి వంటలు చేసుకోవడం ఆనవాయితీ. ఇందుకోసం ప్రజలు రేషన్ బియ్యాన్ని వినియోగిస్తుంటారు. ఇంత కీలకసమయంలో రేషన్ బియ్యం పంపిణీ ఇంకా మొదలే కాలేదు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి రేషన్ డీలర్ల ద్వారా బియ్యం పంపిణీ జరుగుతుంది. ఈ నెల 9వ తేదీ దాటుతున్నా ఎప్పటినుంచి పంపిణీ చేస్తారనే దానిపై స్పష్టత లేదు. దీంతో ఆహార భద్రత కార్డుదారులు అయోమయం చెందుతున్నారు. ఖాళీ కడుపులతోనే సంక్రాంతి చేసుకోవాల్సి వస్తుందేమోనని ఆవేదన లబ్ధిదారుల్లో వ్యక్తమవుతోంది. చౌకదుకాణాలకు బియ్యం రాకపోవడంతో ఈసారి పండి వంటలు కూడా చేసుకోలేకపోతున్నామని అంటున్నారు.

**షాపుల ముందు పడిగాపులు..**

ప్రతి నెలా మాదిరిగానే రేషన్ సరఫరా జరుగుతుందని నమ్మకంతో లబ్ధిదారులు రేషన్‌షాపుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి పంపిణీ చేసే రేషన్ బియ్యం పై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.సంక్రాంతి పండుగ అంటేనే పిండి వంటలకు ప్రాధాన్యమిస్తారు. పిండి వంటలకు బియ్యం అవసరం ఎక్కువగా ఉండటంతో రేషన్ షాపుల చుట్టూ తిరుగుతున్నారు.

**గడువు పెంచుతారా.?**

ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ జరుగుతుంది. ఈ నెల బియ్యం రేషన్ దుకాణాలకు చేరకపోవడంతో సకాలంలో పంపిణీ జరిగే అవకాశాలు కనిపించడం లేదు. ఒకవేళ రేషన్‌షాపులకు అందిన కోటాను ఈఐదు రోజుల్లో పంపిణీ చేయడం కష్టతరంగా మారనుంది. రేషన్ పంపిణీ గడువును మరో కొన్ని రోజులు పొడిగిస్తేనే కార్డుదారులకు ప్రయోజనం కలుగుతుంది.

**బ్రహ్మ రావు, జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి**

ఈనెల ఒకటో తేది నుండి హమాలీలు సమ్మెలో ఉండడంవల్ల మూమెంట్ నిలిచిపోయింది. ప్రస్తుతం రేషన్ బియ్యం కొన్ని రేషన్ దుకాణాలకు సరఫరా జరుగుతుంది. మిగతా దుకాణాలకు రెండు మూడు రోజుల్లో సరఫరా జరుగుతుంది. పంపిణీ గడువును మరో కొన్ని రోజులు పెంచే అవకాశం కూడా ఉంది.

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని డీసీపీ కి వినతి

**బెల్లంపల్లి, జనవరి 10(ప్రజాజ్యోతి)** తాండూరు మండలం నర్సాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో సింగరేణి చెక్ పోస్ట్ సమీపంలో ఉన్న వాగుపై లో లెవల్ బ్రిడ్జి పైనుండి వర్షాకాలం వరద నీరు పవహిస్తూఉండడంతో సుమారు 17 గ్రామాల ప్రజలకు అత్యవసర సమయాల్లో మండల కేంద్రానికి రావాలంటే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నర్సాపూర్ గ్రామ యువకుడు, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ తాండూరు మండల అధ్యక్షుడు కుర్సెంగా బాబూరావు పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా నర్సపూర్ వచ్చిన మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్ కు వినతి పత్రం అందజేశారు. గిరిజన



ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబందిత అధికారులు లో లెవల్ బ్రిడ్జి స్థానంలో నూతనంగా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసేలా కృషి చేయాలని డిసిపికి కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

# మకర సంక్రాంతి పర్వదినాన గోమాత మాలధారణ

- గోమాతలతో హిందూ ఆధ్యాత్మిక కేంద్రాలుగా దేవాలయాలు
- హిందూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలి
- ప్రధాన అర్చక పురోహితులు అంబ ప్రసాద్, రామకృష్ణ



**రామకృష్ణాపూర్, జనవరి 10(ప్రజాజ్యోతి):**
విజయ గణపతి దేవాలయంలో జనవరి 14న మకర సంక్రాంతి పర్వదినాన గోధులిక ముహూర్తంలో సాయంత్రం 4: 30 నిమిషాలకు సకల దేవతా స్వరూపమైన గోమాత గోమాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కోదండ రామాలయ ప్రధాన అర్చక పురోహితులు అంబ ప్రసాద్, రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన హైందవ సంస్కృతి సంప్రదాయాలను, హిందూ ధర్మాన్ని గౌరవించాలని, ప్రతి ఒక్కరూ పండుగలు ప్రవచనాలు ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. గోమాత ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్లే అని ఒక మంచి సంకల్పంతో గోమాల కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. గోమాల ధరించేవారు దేవాలయం ప్రాంగణంగా అర్చకులను దేవాలయ కమిటీ వారిని సంప్రదించాలని కోరారు. ప్రతి ఒక్కరు విధిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోమాల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షునిగా ఠాకూర్ ధన్ సింగ్

**రామకృష్ణాపూర్, జనవరి 10(ప్రజాజ్యోతి):**



భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా బిజెపి పట్టణ అధ్యక్షునిగా ఠాకూర్ ధన్ సింగ్ ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ బద్దం లింగారెడ్డి, సహ ఇంచార్జ్ రజనీష్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి, సహ ఇంచార్జ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఠాకూర్ ధన్ సింగ్ మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఆరుముళ్ళ పోశం, బంగారు వేణుగోపాల్, దుర్గం అశోక్, ఎన్నికల పరిశీలకుడు మోట పలుకుల తిరుపతి,రామకృష్ణాపూర్ పట్టణ నాయకులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు**



**నస్పూర్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈ నెల 12వ తేదీ ఉదయం 10:30 గంటలకు స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు ఒక ప్రకటనలో తెలిపారు. యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, జిల్లా అధికారులు, క్రీడాకారులు, సంఘాల నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నేడు ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**నస్పూర్, జనవరి 10 (ప్రజాజ్యోతి):**ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలను విజయవంతం చేయాలిజిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈ నెల 11వ తేదీ ఉదయం 10.30 గంటలకు ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు ప్రజలు, సంఘాల నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# మాత శిశు మరణాల నియంత్రణకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ





**నస్పూర్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్ లోని మాత శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్మాన్ సంస్థ ద్వారా ఆరోగ్య కార్యకర్తలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అర్మాన్ సంస్థకు చెందిన డా. సౌజన్య, డా. అనిల్, ప్రశాంత్ కుమార్, భాస్కర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో మాత శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గర్భం దాల్చిన మహిళలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో వివరాలు నమోదు చేసుకుని సమయానుసార ంగా వైద్య పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన మందులు, పౌష్టిక ఆహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. తల్లిలను శక్తివంతం చేయడానికి, ఆరోగ్యవ ంతమైన పిల్లల ఎదుగుదలకు, మాత శిశు మరణాలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధిక ప్రమాద గర్భాలను నివారించడానికి, జ్ఞానము, నైపుణ్యాలను మెరుగుపరిచి తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి మరణాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రక్తహీనత, అధిక రక్తపోటు, ప్రసవ పూర్వ రక్త శ్రావణం, మధుమేహం, మూర్ఛ, సి సెక్షన్ చరిత్ర, కామెర్లు, గుండె జబ్బుతో గర్భధారణ, గర్భధారణలో ఊపిరి సరిగా అందకపోవడం, క్షయ, జ్వరవ ు, పిండం ఎదుగుదల పరిమితి 20 వారాల ముందు రక్తస్రావం అవడం, నెలలు నిండకుండా ప్రసవం, గర్భధాం ణ సమయంలో హెచ్ ఐ వి, మానసిక ఆరోగ్యం, గర్భధారణ సమయంలో బరువు పెరగడం మొదలైన వాటిపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కొరకు యూనిసెఫ్, అర్మాన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా శిక్షణ కరదీపికలను అందించడం జరిగి ందని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాత శిశు మరణాలను నియంత్రించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. కృపాబాయి, ప్రోగ్రాం అధికారులు డా. ఎస్. అనిత, డా. సీతారామరాజు, డా. ప్రసాద్, డా. అనిల్, మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయాల జాతీయీకరణ!

అన్ని ప్రభుత్వాలూ వాస్తవంగా గరిష్ఠ అధికారాలను అపేక్షిస్తాయి. తమకు తాము మరిన్ని నియంత్రణాధికారాలను ఇచ్చుకునేందుకు చట్టాలు చేస్తాయి. ప్రభుత్వాలు ఎందుకు ఇలా ఆరాటపడతాయి? దేశానికి, ప్రజలకు ఏది మేలు చేస్తుందో తమకు మాత్రమే తెలుసునని విశ్వసించడమే ఆ ఆరాటానికి కారణం. కొంతమంది వ్యక్తులకు అటువంటి విశ్వాసమే చాలా గాఢంగా ఉంటుంది. దాన్ని 'రక్షకుడు' లేదా మెస్సయ్య భావం అంటారు. అదొక మానసిక స్థితి. అటువంటి మనస్తత్వం ఉన్నవారు సమస్యలు అన్నిటినీ తానే పరిష్కరించగలనని, ప్రజలను తానే 'రక్షించ'గలనని విశ్వసిస్తారు. ఇది మితిమీరితే తాము జైవికంగా పుట్టలేదని 'భగవంతుడే తను పంపాడు' అన్న విపరీత ఆలోచన లేదా భ్రాంతికి లోనవుతారు.

అసలు విషయానికి వస్తాను. వైస్ ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించిన నియమ నిబంధనలను యూజీసీ (యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ %–% విశ్వవిద్యాలయ నిధుల సంఘం) మార్చివేసింది. వీసీల ఎంపిక ప్రక్రియకు సంబంధించిన కొత్త ముసాయిదా నిబంధనలను కూడా జారీ చేసింది. వాటిపై అభిప్రాయాలు, సలహాలు, సూచనలను హ్వానించింది. ప్రస్తుతం అనేక చట్టాలు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విశ్వవిద్యాలయాల స్థాపనకు అధికారాల నిస్తున్న అనేక చట్టాలు సంబంధిత రాష్ట్ర గవర్నర్‌ను విశ్వవిద్యాలయ ఛాన్సలర్‌గా చేస్తున్నాయి. కేంద్రీయ విశ్వవిద్యాలయాలను నెలకొల్పిన కొన్ని చట్టాలు రాష్ట్రపతిని విజిటర్‌గా నిర్దేశించాయి. సరే, రాష్ట్ర గవర్నర్ క్రియాశీల రాజకీయాల నుంచి నిష్క్రమించిన నాయకుడో లేక ప్రముఖ పౌరుడో అయి ఉండడం కద్దు. గవర్నర్ రాజ్యాంగ బద్ధంగా తన విధులు నిర్వర్తించాలి. %వీసీల ఎంపికకు, ప్రస్తుత నిబంధనల ప్రకారం ఒక సెర్చ్ కమ్ సెలక్షన్ కమిటీని నియమిస్తారు. ఈ కమిటీలో గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వం, విశ్వవిద్యాలయ సెనేట్, విశ్వవిద్యాలయ సిండికేట్ నామినీ (ప్రతినిధి)లు ఉంటారు. ఈ కమిటీ విస్తృత ప్రాతిపదికన ప్రజాస్వామికంగా ఉంటుంది. అంతిమ ఎంపిక నిర్ణయం ఛాన్సలర్/గవర్నర్‌దే అయినప్పటికీ గతంలో గవర్నర్ సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వ 'సహాయం, సలహా'పై నిర్ణయం తీసుకునేవారు. దురదృష్టవశాత్తు ఈ సదాచరణ గత దశాబ్దంలో అంతరించిపోయింది. గవర్నర్లు తమ వ్యక్తిగత విచక్షణతో వీసీలను నియమించడం ప్రారంభమయింది. రోజులు మారిపోయాయి మరింత అధ్వాన్నంగా! ఇప్పుడు గవర్నర్ పదవులలో ఆరెస్సెస్/బీజేపీ భావజాల విధేయులు లేదా విశ్వసనీయ విశ్రాంత సివిల్ అధికారులు లేదా సైనికాధికారు లను మాత్రమే నియమిస్తున్నారు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వ వైస్రాయ్‌గా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేయాలని గవర్నర్‌ను ఆదేశిస్తున్నారు. పర్యవసానంగా రాష్ట్రాలలో ద్వంద్వ ప్రభుత్వం ఉంటోంది: ఎన్నికైన ప్రభుత్వం, ఎన్నిక కాని గవర్నర్. రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వ 'సహాయం, సలహా'తో నిర్ణయాలు తీసుకోవాలన్న భారత రాజ్యాంగ నిబంధనను గాలికి వదిలివేస్తున్నారు. శాసనసభ సమావేశాల్లో సంప్రదాయం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రసంగాన్ని చదవడానికి నిరాకరిస్తున్న గవర్నర్లను చూడండి. రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యంగా ముఖ్యమంత్రిని బహిరంగంగా విమర్శిస్తున్న గవర్నర్లను చూడండి. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి లేదా పోలీస్ చీఫ్‌ను రాజ్‌భవన్‌కు పిలిచి ముఖ్యమంత్రిని ఉపేక్షించి వారికి నేరుగా ఆదేశాలు ఇస్తున్న గవర్నర్లను చూడండి. రాష్ట్ర ప్రభుత్వ సచివాలయానికి తెలియజేయకుండా జిల్లాల్లో పర్యటిస్తూ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ వారితో చర్చలు జరుపుతున్న గవర్నర్లను చూడండి. ఈ ఉదంతాలు స్పష్టం చేస్తున్నదేమిటి? రాష్ట్రాలలో ముఖ్యంగా ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ద్వంద్వ ప్రభుత్వం తనకుతానే నెలకొంటోందని కాదూ? 'డిగ్రీ' అంటే యూజీసీ నిర్దేశించిన డిగ్రీయే అవుతుందని, ఒక చట్టం ద్వారా స్థాపితమైన విశ్వవిద్యాలయం దానిని ప్రదానం చేస్తుందని యూజీసీ చట్టంలోని సెక్షన్ 22 పేర్కొంది.